| శ్రీ రమణ జ్యోతి | Sri Ramana Jyothi |
| --- | --- |
| జూన్ 2022 | June 2022 |
| ఈ సంచికలో ... | IN THIS ISSUE ... |


| | | | |
| --- | --- | --- | --- |
| 1. | డా॥ కే.యస్. గారి 95వ ప్రవచనం | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| 2. | మధుకటాక్ష ప్రాప్తి | రేణుక అయ్యల సోమయాజుల | 9 |
| 3. | శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) | జి. శ్రీహరిరావు | 15 |
| 4. | శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు | మల్లాది ఫణిమాల | 24 |
| 6. | Focus on the Moment | Dr K Subrahmanian | 30 |
| 7. | Ashtavakra Gita - 1 | | 38 |
| 8. | Swami Suresananda | A Swaminathan | 43 |
| 9. | Lakshimi - The Glorious Ashram Cow | | 46 |


## Events in Sri Ramana Kendram in June 2022

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 3rd & 30th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)


© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.



శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

# మాటల మాటున ఉన్న మౌనం

డా॥ కే.యస్. గారి 95వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

ఒకసారి తమ ఊరి నుండి తిరువణ్ణామలై వచ్చిన భగవాన్ తిరిగి ఆ క్షేత్రాన్ని వదిలి వెళ్ళలేదని మనకు తెలుసు. ఆయన తలచుకొని వుండి వుంటే ప్రశాంత ఏకాంతత కోసం ఏ హిమాలయాలకో వెళ్ళి వుండవచ్చు. అలాగే శంకరాచార్యులు కూడ తాము బ్రహ్మానందాన్ని అనుభవించేందుకు ధ్యానం చేసుకొంటూ ఎటైనా వెళ్ళివుండవచ్చు. కాని మన మీద దయతో, మన నుండి ఏ లాభమూ పొందలేనప్పటికీ, మన స్థాయికి దిగివచ్చి, ఎన్నో నిబంధనలకు కట్టుబడి వుండి పోయారు. అసలైన సన్న్యాసమంటే అది. తమ తమ ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండ, అహం అన్నది లేకుండ వుండడమే. అలాగని బాహాటంగా చెప్పకపోయినప్పటికీ, తమ జీవితాల ద్వారా దాన్ని ఋజువు చేశారు.

## పలుకుల మూలస్థానం ప్రధానం

ఒక వ్యక్తి ఏమి చెప్పారన్నది ముఖ్యం కాదు. ఆ పలుకుల మూలస్థానం ఏదో అది ప్రధానం. ఉదాహరణకు, ఒక ఇరవై మందిని ఒకే వాక్యం లేదా కొన్ని వాక్యాలను చెప్పమన్నామను కోండి. చెప్పిన మాటలు ఒకటే. కాని వాటి ప్రభావం వేరువేరుగా వుంటుంది. జీవితకాలమంతా ధ్యానంలో గడిపిన వ్యక్తిని కలిసి నప్పుడు ఆయన ఏమీ మాట్లాడక పోవచ్చు. ఆ మౌనమే మనల్ని

ఎంతో ప్రభావితం చేస్తుంది. అలాగే మరొక గొప్ప వాక్పటుత్వం గల వ్యక్తి మాట్లాడినప్పుడు అతని భాష ప్రభావితం చేసేదిగా వుండ వచ్చుగాని, అది హృదయానికి హత్తుకోకపోవ్చు. ప్రభావం చూపేది మాటలు కాదు వాటి వెనుక వున్న మౌనం. పలుకులు గాఢ మౌనం నుండి ఉద్భవించినప్పుడు, వాటికి అపారమైనశక్తి వుంటుంది. మరో విధంగా చెప్పాలంటే, అందులో అధ్యాత్మికత కాని వేదాంతం కాని లేదు.

మన సాధారణ జీవితంలో కూడ ఇలాంటిది ఎదురౌతుంది. నాకు ఎవరైనా ఇష్టం లేకున్నప్పటికీ, బయటికి అతనంటే ఇష్టమని చెప్పామనుకోండి. అప్పుడు అతను మరొక్కరితో మాట్లాడుతూ, నేనంటే ఇష్టమని చెప్పాడు కాని, నాకు మాత్రం అతనికి నేనంటే ఇష్టం లేదని తోస్తోంది. అంటే చెప్పిన మాట నిజం కాదనీ, తన అభిప్రాయం భిన్నంగా ఉందనీ చెబుతాడు. ఇలాంటివి ప్రతిరోజూ జరిగేదే! ఇతరుల మాట్లాడే మాటలు వింటూనే వుంటాం. ఇతరుల మాటల వెనుక నర్మగర్భంగా వున్న మౌనాన్ని అవగాహన చేసుకొనే ప్రయత్నం చేస్తామన్న మాట.

మనం యిష్టపడి, ప్రేమించేవారితో జరిపే సంభాషణలో జరిగేది ఇదే. వారి మాటల కంటే వెనుక వున్న మౌనాన్ని గ్రహించి తృప్తి చెందుతాం. అంతగా పరిచయం లేనివారితో మాట్లాడేటప్పుడు అది వీలు కాదు. పూర్తి అవగాహన లేని కారణం వల్ల అలా జరుగుతుంది. మరొకటి మనకు తెలిసో, తెలియకో ముఖ్యమైన నిశ్చయాలను మౌనంలో వున్నప్పుడు తీసుకొంటాం. నేను మీతో మాట్లాడుతూ వుండవచ్చు, ఎంతగానో చర్చించవచ్చు, కాని కొంత

సమయం ఇవ్వండి, దీని గురించి ఆలోచిస్తాను అంటాము. ఆలోచన మౌనంలో జరుగుతుంది. మనం వాదనలు చేస్తూ వుండవచ్చు. మనం ఆలోచించినప్పుడు ఎన్నో జరుగుతాయి. అంటే మనం దీర్ఘంగా ఆలోచించినప్పుడు, అలా చేయాలనుకొన్నప్పుడు, కొంత నిశ్శబ్దం, మౌనం అవసరమనిపిస్తుంది. ఇతరత్రా అలజడిగా వున్న మనసు సరిగా ఆలోచించలేదు.

ఎవరైనా ఒక వ్యక్తి ఎంతో చురుకుగా వుండి నూతన ఆలోచనలు చేయగలిగిన గొప్ప వక్త అయివుండినప్పటికీ, మానసిక అలజడిలో వుండవచ్చు. మనకందరికీ, గీత, ఖురాన్, బైబిల్, లేదా భగవాన్ బోధనలలోని సదాలోచనలు చాలా తెలిసి వుండవచ్చు. భగవద్గీతలో ఇలా వుంది, మహర్షి ఇలా అన్నారు అని చెప్పగలిగి వుండవచ్చు. అవి అన్నీ మంచి విలువైన వాక్యాలు. సద్వాక్యాలను తెలుసుకుని చెప్పగలగడం వేరు, అలాంటి ఆలోచనలు స్వయంగా చేయగలగడం వేరు. ఆ 'మూల' వాక్యాలు, ఎందులో వున్నాయి, ఎవరు అన్నారు, అని చక్కగా తెలిసి వుండవచ్చు. అడిగినప్పుడు భగవద్గీతను గురించిన 'జ్ఞానం' బాగా వుండవచ్చు. గీతలోని 'కర్మణ్యాధికారస్తే మా ఫలేషు కదాచనా' అంటే మనం చేసే కర్మల మీద మనకు అధికారం వుంటుంది కాని వాటి ఫలితాల మీద అధికారం వుండదు.

## సదాలోచన, వాక్యాలను మళ్ళీ చెప్పడం మంచిదే

ఇక్కడ మనం ఏమి చేశాము? శ్రీకృష్ణుడు చెప్పినది చెప్పాము. అలాగే రమణ మహర్షి మాటలను మళ్ళీ చెప్పాము. ఈ

సదాలోచనలను తిరిగి చెప్పడం మంచిదే. అలాంటి వాటిని మళ్ళీ చెప్పడము, మనం స్వయంగా అలాంటి ఆలోచనలను కలిగి వుండే శక్తితో సంబంధం లేదు. ఇతరుల సదాలోచనలను ఉదహరించడం వేరు. అవి ఇతరులు స్వయంగా చేసిన మంచి ఆలోచనలు మాత్రమే. అలాగ చెప్పిన ఫలితంగా మనకు సదాలోచన చేసే శక్తి కలుగదు. సరియైన విధంగా స్వయంగా అలా ఆలోచనలు కలగాలంటే, మనం లోనకు వెళ్ళాలి. ఆ ప్రయత్నానికి ఇతరుల సదాలోచనలను వల్లించడం కొంత మేరకు సహాయపడవచ్చునేమో.

సవ్యంగా ఆలోచించడమన్నది మనసులోని "రొదలు" (ఇతర ఆలోచనలు) పూర్తిగా లేనప్పుడే సాధ్యమౌతుంది. మీరు చెప్పేది వినాలంటే నేను 'మౌనంగా' వుండాలి. అన్యథా ఆలోచిస్తున్నప్పుడు ఇతరులు మాట్లాడేది అర్థం కాదు. సాధారణంగా, ఎదుటి వారు మాట్లాడుతున్నప్పుడు మనం 'భౌతికంగా' మౌనం పాటించ వచ్చునేమో గాని 'మానసిక' మౌనం వుండదు. అందుకే ఒకరు మాట్లాడుతున్నప్పుడు వినేవారు మౌనాన్ని పాటించాలి అనే కట్టుబాటు వుంది. అలా జరుగుతోందా లేదా అని మాట్లాడుతున్న వారికి తెలుస్తుంది. మనసులోని 'అలజడి' అవతలివారికి తెలిసి నప్పుడు వేరేవాళ్ళతో "అతను వింటున్నట్లు నటిస్తున్నాడు కాని యథార్థంగా అలా లేనట్లు వుంది" అంటారు. అంటే 'మాట' అన్నది ముఖ్యమైనప్పటికి, దాని వెనుక వినేవారి మానసిక మౌనత ముఖ్యం. లేదా, మాట యొక్క శక్తి, అది ఉద్భవించే చోట వున్న మౌనంపై ఆధారపడి వుంటుంది.

## అర్థవంతంగా మాట్లాడడం

మాట అర్థవంతంగా వుండడానికి కూడ 'మానసిక' మౌనం అవసరం. అసలు మనం మాట్లాడుతున్నది మనం వింటూ వుండక పోతే అర్థవంతంగా మాట్లాడలేము. ఉదాహరణకు మనం రెండు నిమిషాలు చెవులు మూసుకుని తరువాత మాట్లాడితే, అర్థవంతమైన భాషణ జరుగదు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో జరిగిన ప్రయోగాలు ఈ విషయంలో జరిగాయి. మౌనం నుండి ఉద్భవించిన మాటల శక్తి కేవలం మనసు నుండి చెప్పబడుతున్న మాటలకు ఉండవు. ఎదుటివారు 'అలజడి'లో వున్నారా అన్నది ముఖాన్ని బట్టి చెప్పవచ్చు. కేవలం ఏదో చిరునవ్వు నవ్వుతున్నారా అన్నది కాకుండ లోపలి 'రొద' తెలియ వస్తుంది. మీరు మంచి దుస్తులు ధరించి, అందంగా తయారై వున్నప్పటికి, ఏమిటి సమస్య అలాగున్నారు అని అడగాలనిపిస్తుంది. కారణం మనసు ఎలాగో వుందని తెలియడానికి ముఖలక్షణాలు మాత్రమే కాదు, అంతర మనసులో ఏదో కలత వున్నట్లు తెలియవస్తుంది. నిజంగా ఆనందంగా లేరని తోస్తుంది. పై చిరునవ్వు మనసులోని రొదను కప్పివేయలేదు.

అదే ఒక గొప్ప జ్ఞాని వద్దకు వెళ్ళినప్పుడు ఏ రకమైన మానసిక కలత కూడ తెలియదు. అహం పూర్తిగా లేని మౌనం తెలియ వస్తుంది. వారు మనం లాగానే ప్రవర్తిస్తారు మనకంటే తాము గొప్పవారం, మనం ఆ స్థాయిలో లేము అన్న భావాన్ని తెలియ జెప్పరు. చిన్నపిల్లలతో సమానం. మనం అగౌరవంగా ఏదైనా

అన్నప్పటికీ, కోపం లేదా మరేదో భావాన్ని కననివ్వరు. ఊరకే మామూలుగా వుంటారు.

## అద్దం చెప్పే నిజం

మనం అద్దం ముందు నిలబడితే, మనల్ని ప్రతిబింబింప జేస్తుందె గాని అద్దం మరే దానినో చూపక వుంటుంది. ఎంతో అందగాడు అద్దం ముందు నిలబడితే, అద్దానికి ఏ సంతోషమూ వుండదు. అలాగే కురూపి అద్దం ముందు వస్తే అసంతృప్తినీ చెందదు. ఉన్నదున్నట్లు చూపుతుంది.

జ్ఞాని కూడ ఏ విధమైన ప్రతిచర్యనూ ప్రదర్శించరు. అదే మనలో నైతే ఎదుటి వ్యక్తిని ఇష్టపడడం, ఇష్టపడక పోవడం అన్న భావనలు రేకెత్తుతాయి. అత్యున్నత స్థాయిలో, మనసు అన్నది వుండదు. అతను తనలో యితరులను, యితరులలో తనను చూస్తారు. అహం నాశనమైనప్పుడు ఏర్పడే మౌనం ఎంతో శాంతి, సంతోషాలను యిస్తుంది. భౌతిక మౌనంలో అది వీలు కాదు. గురువు, అదే ఈశ్వరుని విషయంలో అలా జరగడాన్ని ''నిశ్శబ్దం గురు రూపం'' అంటారు.

వ్యక్తులను గురించి మన అభిప్రాయాలు, తీర్పులు, ఇతరులు చెబుతూ వచ్చే విషయాల ఫలితాలను బట్టి మాత్రమే గాకుండ, ప్రపంచాన్ని ఆవరించి వున్న నిశ్శబ్దం (మౌనం) బట్టి కూడ వుంటుంది. ఇది నిత్యమూ జరుగుతున్నప్పటిదే అయినప్పటికీ, ఏది ప్రభావితం చేస్తుందన్న సంగతి మాత్రం మనకువిశదం కాదు. ఇది నిజం.

# మధు కటాక్ష ప్రాప్తి (భువనేశ్వరీ దేవి)

రేణుక అయ్యల సోమయాజుల

పిండే చాండే జన్గమసారిః శుద్ధ ప్రజ్ఞా సుందర్యుక్తా

విషయ దిశాయాం దేశీభూతే సేయం భువనేశ్వర్యా ఖ్యాతా

(శుద్ధమైన ప్రజ్ఞగా మూలము నందు ప్రకాశించు శక్తి సుందరి కాగా, విషయ దిశలయందు వ్యాప్తమై యొప్పెడు ప్రజ్ఞగా భువనేశ్వరి ఖ్యాతి నొందినది)

శుద్ధమైన ఆత్మ జ్ఞానము ప్రజ్ఞ. అందు ప్రకాశించునది సుందరీ దేవి. తత్సంబంధిత కళలన్నియూ విషయాంతర్గత దిశలగు చున్నాయి. అందు ప్రకాశించు చిత్ శక్తియే భువనేశ్వరి. తార, కాళికా శక్తులయిన శబ్ద, క్రియా చేతనలు లోకాలకు రూపకల్పన చేయగా ఆ లోకాలను పాలించు శక్తి భువనేశ్వరి. అందుచేతనే ఆమెను అఖిల జగమ్ములకు మాతగా కీర్తించారు గణపతి ముని.

19 సంవత్సరముల వయసులో భువనేశ్వరము నందు తపస్సు చేసిన గణపతిని మధుకటాక్ష ప్రాప్తితో అనుగ్రహించి, అతని వాణిని మరింత దివ్యం చేసి, కావ్యకంఠుడిని చేసి చివరి వరకు ఆ వాణియందు ప్రకాశించిన దేవత భువనేశ్వరి. శ్రీ గణపతి ముని సర్వజ్ఞతకు ఆమె కరుణయే కారణము.

ఆ పరాదేవత యొక్క అర్చనారూప లావణ్యము అతి సుందరము, ఆమె శరీరము లేత సూర్యుని వంటి తేజము గలది.

కిరీటము నందలి చంద్రము ఆమె ముఖము నుండి షోడశకళలను పొందెనా అన్నట్లు ప్రకాశించును. చేతియందలి అంకుశము ఆమె యొక్క అధినాయకత్వమును, అభయముద్ర లోకులకు రక్షణ చిహ్నాముగా ద్యోతకమగుచున్నది. ఇంచుమించు సుందరీ దేవిని పోలిన యీమె మంచ యందు ఆసీనురాలై యుండును. దశమహా విద్యల యందు ఈ విద్య నాల్గవది. లోకాలను పాలించుటకై బాధ్యత వహించిన ఈశ్వరి అన్నమాట.

''బ్రహ్మము తనను తాను జూచెను, బహుళమగుటకు ఎంచెను'' అంటుంది వేదం. అన్నింటికీ మూల కారణం ఈ చూపు. దానిని ఈశ్వరుని యొక్క దృష్టి అంటారు. భువనేశ్వరియే ఈశ్వరుని యొక్క ఈక్ష (చూపు). అతని యందు వున్న తపశ్శక్తి అతని ఆశయం నెరవేర్చే ఇచ్ఛాశక్తిగా సృష్టి నిర్మాణ ప్రక్రియకు ఉపక్రమిస్తుంది. ఫలితంగా ఈశ్వరుడు బహుళమౌ పలు రూపాలలో ప్రకాశిస్తున్నాడు. ఇది సామాన్యమైనది కాదు. దీనినే పరా జ్ఞానము (supreme intelligence) అని చెప్ప వచ్చును. ప్రతి రూపానికి కావలసిన సామాగ్రిని సృష్టి యందు కలిగించి, ప్రణాళికా బద్ధంగా సృష్టిని జరిపించు భువనేశ్వరి యొక్క దృష్టి అపారము మరియు అనంతము. మనది పరిమితమైన దృష్టి. లోకములోని వస్తువులను, విషయములను తప్ప ఇతరములపై విస్తరింపలేము. కావున మనకు లోకమే దేశమగుచున్నది. దానిని ఈశుని ఈక్షతో సరిపోల్చలేము. అపారమైన అతని చూపు ఆకాశమంతయు విస్తరించుట వలన ఆకాశము ''పరమ వ్యోమమైనది''.

ఈ విశాల సృష్టికి పార్వతీ-పరమేశ్వరులు మాతా పితరులు అన్నది తాత్త్విక వచనం. అదితీ-కశ్యపులు అన్నది పురాణ వచనం. అదితిని దేవమాతగాను అంటారు. భౌతికంగా సృష్టి జరిగేది ఆకాశములో. అది ఖండింపబడదు. ఏ వస్తువైనను ముక్కలు చేయవచ్చును, కానీ ఆకాశము అట్లు కాదు. అందుచేతనే ఖండింపబడనిది గాన దానిని అదితి అన్నారు. ఆకాశ స్వరూపంగా ఖండీభూతం గాకుండా పరమవ్యోమం అన్న పేరుతో రాజిల్లు శక్తి "భువనేశ్వరి".

అటులనే అన్ని లోకాలను, లోక నిర్మాణాలను చూచేవాడు ఈశ్వరుడు. అలా చూచుట ద్వారా అతడు "పశ్యకుడు" అయ్యాడు. చిన్న అక్షర మార్పుతో ఈ "పశ్యకుడు" అన్న పదం పురాణాలలో కశ్యపుడు అయినట్లుగా తెలుస్తున్నది. ఈ విధంగా అదితియే భువనేశ్వరి, కశ్యపుడే ఈశ్వరుడు.

భువనేశ్వరీ విద్య చింతామణి వంటిది. అనగా సమస్తాన్ని సాధకుని కైవసం చేస్తుంది. ఆమె శాంత స్వరూపిణి. అన్ని క్రియలను ఆత్మకు సమర్పించి చేస్తూ వుంటుంది. కాబట్టి శాంతిని కోరువాడు ఈ విద్యను ఉపాసించవచ్చును. "హ్రీం" అను బీజాక్షరముతో గాని, ప్రణవముతో కలిపి "ఓం హ్రీం ఓం" అని గాని ఉపాసించ వచ్చు.

అలాంటి భువనేశ్వరీ దేవిని నాయనగారు ఉమాసహస్రములో ఈ విధంగా వర్ణించుతారు.

గోపాలినీ వేష భ్రుతం భజస్వ
లీలా సఖింతాం భువనేశ్వరస్య
ఇష్టం హృదిస్థం తవ హస్తగం స్యాత్
కష్టం చ సంసార భవం న భూయః

(గొల్ల పడతి వేషమును ధరించి ఉత్కళ దేశమున భువనేశ్వరమునకు ప్రియ సఖియైన దేవిని సేవించినచో, నీ హృదయమందున్న అభీష్టము ఫలించును. సంసారము వలన కలుగు దుఃఖము మరల కలగదు) గణపతి కాలము నాటికి గ్రామమైన ఉన్న భువనేశ్వరము ఇప్పుడు ఒరిస్సా రాజధాని. ఈ పట్టణమును The City of Temples అని అందురు. ఇక్కడ సుమారు 500 లకు పైగా ఈశ్వరాలయములు ఉన్నాయని చరిత్ర కారులందురు. భూతపతియైన రుద్రుడు ఇక్కడ ఇంత విస్తారముగా వ్యాప్తి చెంది యుండుట వలన ఇది గొప్ప తపోభూమి అని నాయన గారు తరచూ చెప్పేవారు.

"జగన్మాత కరుణచే ముందుగా సాహితీ తపస్సు ఫలించును" అన్న దుర్గా మందిర యోగి చెప్పిన మాటలు గణపతి చెవుల యందు మారుమ్రోగు చుండెను. ఉత్కళ శిల్పకళా విభూషితమైన లింగరాజ స్వామి ఆలయములో ఈశ్వరుని గుడికి ఎడమ భాగమున భువనేశ్వరీ మాత సమీపమున పద్మాసనమున కూర్చుండి తపస్సు ప్రారంభిస్తారు గణపతి ముని.

ప్రతీ దినమూ మధ్యాహ్నము 11 గంటలకు కనులు విప్పి తన వద్ద నున్న అరటి పండు ఒకటి భుజించి, తొక్కను ఎదుట

పడవేసి మరల ధ్యానము నందు నిమగ్నుడయ్యేవారు. ఈ విధముగా ఆరు దినములు గడిచిన తరువాత, ఏడవ దినము 11 గంటలకు కనులు విప్పేసరికి ఎదురుగా తొక్కలు మాత్రమే కనపడుతాయి. అందులో ఒకటి తీసుకొని ఆరగించి మరల ధ్యాన నిమగ్నుడయ్యేను గణపతి.

గౌరీశంకర పాండా అను ఆలయ అర్చకుడు గణపతిని ఈ ఏడు దినములుగా గమనించి, అతని యొక్క కఠిన దీక్షకు ఆశ్చర్యము చెంది, ఈ యువ తాపసిని సేవించుట ధర్మమని తలంచి, ఎనిమిదవ రోజు గణపతి కండ్లు విప్పు సమయమునకు ఒక గ్లాసు పాలు ఎదురుగా ఉంచెను. ఈ విధముగా 20 దినములు తపస్సు చేసిన గణపతిని, 21వ దినము రాత్రి భువనేశ్వరీ మాత అనుగ్రహించినది. నిండు నగుమోముతో ఒక మధుపాత్రను చేత ధరించి గణపతి ముందు సాక్షాత్కరించి అతని నోటియందు కొన్ని మధుబిందువులను చిలికినది.

ఆమె ముఖము చంద్రబింబము. నగవులు చల్లని వెన్నెల యొక్క అమృత ప్రవాహ మూలములు. హృదయము దయా నిలయము. అనంత ప్రవాహమైన ఆ రసామృత ప్రేమయందు గణపతి తడిసి, తడిసి ఆనందించసాగారు. కొంతసేపటికి గణపతికి భౌతిక దృష్టి వచ్చింది. అతని పెదవులనందు అమృత తత్త్వముతో గూడిన తేనె యొక్క తీపిదనము పోలేదు. ఇది స్వప్నము కాదు. భగవతి యొక్క సాక్షాత్కారము అని తలంచిన గణపతి ఆనందమునకు హద్దులేదు.

తనకు కలిగిన మధు కటాక్ష ప్రాప్తిని "ఉమాసహస్రము" నందు మొదటి శ్లోకమున "సుధార్ద్రయా హసిత చంద్రికయా" అను పదజాలముతో వర్ణిస్తారు గణపతి. ఆ శ్లోకమే

అఖిల జగన్మాతోమా తమసా తాపేన చాకులా నస్మాన్
అనుగృహ్ణాత్వనుకమ్పా సుధార్ద్రయా హసిత చంద్రికయా

(అఖిల జగన్మాతా! ఉమా! తమస్సు చేతను, తాపము చేతను బాధింపబడుచున్న మమ్ములను నీ దయామృత స్రావముచే శీతలమగు నీ వెన్నెల వంటి చిరునగవుతో అనుగ్రహింపుము)

మహాకవి కాళీదాసు, తెనాలి రామలింగ కవి వంటి మహా పురుషులకు కలిగిన అనుభవము ఈ కాలమున మరల గణపతి మునికి కలిగినది.

ఓం నమో భగవతేశ్రీరమణాయా

**జయము దురితదూర సజ్జన మందార**
**జయము మౌననిరత జన్మరహిత**
**జయము రమణమూర్తి సాధు హృద్వశవర్తి**
**జయము జయము యోగి చక్రవర్తి**

- శ్రీమతి సూరి నాగమ్మగారు

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

వెనక్కు తిరిగి చూసుకుంటే, నా కెట్టి ఆపదా రాకూడదని శ్రీ భగవాన్ ఎప్పుడో నిర్ణయించారని తెలిసిపోయింది. అయితే నా ఆదుర్దా అల్లా నాకు విశ్వాసం లోపించడం వల్లనే అని స్పష్ట మవుతుంది. ఈ సమస్యకు సంబంధించిన ఏ కాగితము వచ్చినా, దానినీ, దానికి నా సమాధానమునూ తీసుకువెళ్ళి శ్రీ భగవాన్ కు చూపించేవాడిని!

శ్రీ భగవాన్ కరుణ వల్ల, ఆ ఏడెనిమిది సంవత్సరాలూ, ఆ కోర్టుకు సంబంధించిన సమస్య నా మెడ మీద కత్తి లాగా వున్నా, నేనెట్టి ఆలోచనలూ, భయాలూ లేకుండా గడప గలిగాను. ఆ కేసు తాలూకా రాత కోతలు జరగాల్సినప్పుడు మాత్రం మనస్సుకు కొంచెము అలజడి వుండేది.

ఇంతకు ముందు చెప్పిన గుమాస్తానే కాకుండా ఇంకొక వకీలు గుమాస్తాని కూడా కడప కోర్టు వారు విచారించి చాలా కాలము కారాగార శిక్ష విధించారు. ఆ తరువాత కూడా, చాలా కాలము వరకూ, కార్య నిర్వహణలో నా అశ్రద్ధ వల్ల యీ పొరపాటు జరిగినది కావున, నేను 16,000 రూపాయలు జరీమానా కట్టవలసి వుంటుంది అన్న సమస్య నా తలపై ఉంటూనే వచ్చింది. చివరకు, శ్రీ భగవాన్ మహాసమాధికి కొద్దికాలానికి ముందు నాకు అనుకూలముగా తీర్పు

యివ్వబడింది. అంతవరకూ, యీ 16,000 మాత్రమే కాక, ప్రభుత్వము నియమించిన ప్రత్యేక తనిఖీ బృందమునకు అయిన రూ.2000 ఖర్చు కూడా నేను భరించాలి అని తీర్మానించారు. రెండూ కూడా నేను చెల్లించాల్సిన అవసరము లేదని నేను వాదిస్తూ వచ్చాను. ఏది ఎలాగున్నా, ప్రత్యేక తనిఖీ బృందానికి ప్రభుత్వము ఖర్చు పెట్టిన రూ.2000 నేను కట్టి తీరాలని ప్రభుత్వము భావించింది. ఈ నిర్ణయానికి అనుగుణంగా చిత్తూరు జిల్లా కోర్టు జడ్జి గారు, తమ కోర్టులో అర్జీ వేయాలని అఫీషియల్ రిసీవర్ని ఆదేశించారు. అఫిషియల్ రిసీవర్‌గా నియమింపబడిన వారందరూ కూడా 2000 రూపాయలకు పూచీకత్తుగా ఒక బాండు సమర్పిస్తారు. నేను కూడా అలాగే ఇచ్చాను. ఆ బాండును కైవసము చేసుకోవాలని ప్రభుత్వము తరఫున అర్జీ వేశారు. నాకు తాఖీదు కూడా పంపించారు. నేను చిత్తూరు పరుగున వెళ్ళి నా తరువాత ప్రభుత్వ న్యాయవాదిగా నియమింపబడ్డ శ్రీ వెంకట రమణ అయ్యరు గారితో కలిసి ఆ తాఖీదుకు సమాధానంగా నా అర్జీ తయారు చేశాము. అయ్యర్ గారిని నా వకీలుగా పెట్టుకుని నేను ఆశ్రమానికి తిరిగి వచ్చాను.

శ్రీ వెంకటరమణ అయ్యరుగారు నా అర్జీ కోర్టులో దాఖలు చేస్తానని, విచారణ రోజున తనతో బాటు నేను కూడా కోర్టులో వుండాలనీ కోరారు. ఆ అవసరం లేదనీ, వారి పట్ల నాకు పూర్తి నమ్మకం వుందనీ, మేము కలిసి తయారు చేసిన సమాధానమునకు అనుగుణంగా వారు వాదిస్తే చాలని నేను చెప్పినా వారు

పట్టుబట్టారు. ‘‘ఏమీ భయపడకండి. మీతోబాటు మీ పక్కనే నా భగవాన్ వుంటారు’’ అని వారిని సమాధాన పరిచాను.

అన్ని విషయాలూ శ్రీ భగవాన్‌కు తెలియపరుస్తూనే వున్నాను. కేసు రెండు, మూడు రోజులలో విచారణకు వస్తుందనగా జిల్లా జడ్జి గారికి హైకోర్టు నుండి, నా మీద పెట్టబడిన అభియోగాన్ని విచారించ నవసరము లేదని తంతి వచ్చింది. ఈ విషయాన్ని నాకు తెలియబరుస్తూ, మా వకీలుగారు, ‘‘మీరు చెప్పింది అక్షర సత్యం. మీ భగవాన్ మీతోనే వున్నారు’’ అన్నారు.

ఈ జాబును శ్రీ భగవాన్‌కు చూపించాను. ఇక్కడ ఒక మాట చెప్పాలి. హైకోర్టు నుండి ఈ ఉత్తరువు రావడానికి, నేనెవరినీ కలవలేదు. ఎవరినీ ప్రభావితం చేయడానికి ప్రయత్నించలేదు. ఈ రోజు వరకూ నాకు అదెలా జరిగిందో తెలియదు. ఇది పూర్తిగా శ్రీ భగవాన్ కరుణ అని నా ప్రగాఢ విశ్వాసం.

ఆ తరువాత కూడా, ఆ రూ.16,000/- నా దగ్గర నుండి వసూలు చేయాలి అనే విషయం అలాగే వుంది. శ్రీ భగవాన్ కొద్ది కాలంలో మహాసమాధి చెందుతారు అన్న సమయంలో ఆ కేసును శాశ్వతంగా మూసి వేశారు. ఈ ఉత్తరువును కూడా శ్రీ భగవాన్‌కు చూపించాను. నా పరిస్థితిలో వున్న వ్యక్తి ప్రభుత్వానికి రూ.18,000 చెల్లించవలసి వస్తే అది భయంకరమైన పరిస్థితి. ఆ ప్రమాదం నుండి నేను తప్పించబడటమే కాక, ఆ సంకట స్థితిలో వున్న ఆ ఏడెనిమిది సంవత్సరాలు, నేను పెద్దగా చింతించడం గానీ, ఆదుర్దా పడటం కానీ జరుగలేదు. శ్రీ భగవాన్ సన్నిధిలో పొంగి పొరలి

ప్రవహిస్తున్న ఆ శాంతిలో నేను తేలియాడుతున్నానే కానీ, పెద్ద ప్రమాదం పొంచి వున్నదనీ, అది నన్ను కబళించి వేస్తుందనే విషయం నేను దాదాపు మరచి పోయాను.

ఇంకొక సందర్భములో కూడా శ్రీ భగవాన్ నన్ను రానున్న ప్రమాదం నుండి కాపాడారు. శ్రీ భగవాన్ అరుణాచల ఆగమన స్వర్ణోత్సవం ఇంకా రెండు నెలలున్నదనగా నాకు, మొదటిసారిగా, వారిని గురించి తమిళంలో కొన్ని పద్యాలు రాయాలనిపించింది. దానికి గాను ఆస్థాన కవి మురగనార్ సహాయం తీసుకోవడం తప్పలేదు. నన్ను కాపాడడం కోసం శ్రీ భగవాన్ కురిపించిన అసాధారణ కరుణ గురించి ఒక పద్యములో ఇలా రాశాను.

''భయంకరమైన ప్రమాదం పొంచి వుండగా నన్ను దరిచేర్చు కొని, అపారమైన కరుణతో నన్ను కాపాడి ప్రమాదము నుండి తప్పించి, భయమెందులకు? నేనున్నానుగా'' అని అభయ మిచ్చిన తమరి ప్రేమను మరిచిపోగలనా?

మామూలుగా ప్రతి సంవత్సరం శ్రీ భగవాన్ జయంతి సందర్భముగా శ్రీవారిపై రచనలు చేయటం ఆనవాయితీ. నా శుభాకాంక్షలను ఆంగ్లములో గద్య రూపములో రాయడం నాకు అలవాటు. మొదటిసారిగా నేను రాసినప్పుడు, ''శుభాకాంక్షలు తెలియపరిచే అర్హత కేవలం కవులకు మాత్రమే సొంతము కాదు. ఇతరులు కూడా వారికి సాధ్యమయినట్లుగా రాయవచ్చును'' అని ముగించాను.

ఒకసారి మాత్రము శ్రీ భగవాన్ జయంతికి పద్యములు రాయాలనే కోర్కె గట్టిగా కలిగింది. శ్రీ మురుగనార్ సహాయంతో, 'పల్లాండు' ఛందస్సులో కొన్ని పాటలు రాయగలిగాను. నాకు చాలా తృప్తినిచ్చాయి. జయంతి రోజున, శ్రీ భగవాన్ స్నానానికి హాలు నుండి బయలుదేరే ముందు ఆ పాటలు పాడినప్పుడు నాకు కళ్ళు చెమర్చాయి.

ఒకరోజు 'శోణ శైల మలై' అనే గ్రంథం నుండి శ్రీ భగవాన్ ఈ కింది పద్యము నాకు చదివి వినిపించారు.

"అరుణాచలా! కైలాస నాథా! మాణిక్యవాచగర్ లాంటి మహాత్ములు, తమకు మీపై ఉండవలసిన భక్తి (ప్రేమ) లేదనియూ, ఆ భక్తి (ప్రేమ)ను దయచేయవలసినదని ప్రార్థించినప్పుడు అది వారి వినయం వల్లనే కాని వేరు కాదు. కాని నా విషయంలో మాత్రము మీపై నాకు ప్రేమ లేదని చెప్పినప్పుడు అది సత్యము. కావున నాకు ఆ ప్రేమ దయతో ప్రసాదించవలె".

శ్రీ భగవాన్ ఏ పని చేసిననూ, దానిలో ఒక విశేషమయిన అంతరార్థముండునని గ్రహించి, ఆ పద్యమును కాపీ చేసుకోవలె ననుకున్నాను. మరుసటి రోజు, ఆ పని కోసము లైబ్రరీకి బయలు దేరుచుండగా, శ్రీ భగవాన్ "మీరచ్చటకు వెళ్ళనవసరము లేదు. నాకు ఆ పద్యము వచ్చును. ఇచ్చటకు రండి", అన్నారు.

వారు ఒక కాగితము తీసుకొని ఆ పద్యము నా కొరకు రాసిచ్చారు. తమకు సన్నిహితులయిన భక్తుల కొరకు యిలాంటి కరుణ ప్రదర్శించుట శ్రీ భగవాన్‌కు కద్దు. శ్రీ భగవాన్ దస్తూరితో

రాయబడిన రచనలు ఒక యిరవై మంది దగ్గర వుండి వుండవచ్చును. శ్రీ భగవాన్ స్వహస్తముతో వ్రాసిన ఈ పద్యము, ప్రస్తుతము కడలూరుకు చెందిన శ్రీ సి. సోమసుందరం పిళ్ళే, ఉమా దంపతుల కుమార్తె శ్రీమతి అలిమేలు దగ్గర వున్నది. శ్రీ భగవాన్ మహాసమాధి తరువాత ఆ ముగ్గురూ నన్ను చూడటానికి వచ్చారు. శ్రీ భగవాన్ పట్ల వారి కెంతో భక్తి వున్నప్పటికీ, ఎంతో సన్నిహితంగా వున్నప్పటికీ శ్రీ భగవాన్ దస్తూరీతో వున్న రచన యేమీ వారి దగ్గర లేదు. అందువల్ల, ఆ అమూల్యమయిన వ్రాతప్రతిని వారికి ఇచ్చేశాను. అదియును గాక నా దగ్గర శ్రీ భగవాన్ దస్తూరీతో వున్న యింకొక రచన కూడా వున్నది.

1945 ప్రాంతంలో నేను శ్రీ భగవాన్ ఆస్థాన సంస్కృత పండితుడుగా అభివర్ణించే శ్రీ జగదీశ శాస్త్రి గారు 'ప్రపత్తి శతకము' అనే శ్లోక సంపుటి రచించారు. వీటిని శ్రీ భగవాన్ సమ్మతితో, ప్రోత్సాహంతో శ్రీ టి.కె. సుందరేశయ్యర్ తమిళంలోనికి అనువదించారు. నేనొక చిన్న నోటు పుస్తకం కుట్టించుకున్నాను. దానిలో ఒక వైపు సంస్కృత శ్లోకం, రెండవ వైపు తమిళ అనువాదము రాసుకోవాలని కోరిక. సంస్కృత శ్లోకాలను తమిళ లిపిలో రాయించు కోవాలని వుద్దేశము. ముందుగా ఒక వైపు తమిళ అనువాదాన్ని రాసి పెట్టుకున్నాను. రెండవవైపు ఖాళీగా వుంచి సంస్కృత శ్లోకాలు తమిళ లిపిలో ఎవరు రాసి పెడతారా అని ఎదురు చూస్తున్నాను. దీని కోసం శ్రీ భగవాన్‌ను ఇబ్బంది పెట్టడం నాకిష్టం లేదు. కానీ, ఒకసారి, మాటల సదర్భంలో యీ విషయం శ్రీ భగవాన్‌తో

ప్రస్తావనకు రాగా, నా అభ్యంతరాలను తోసి బుచ్చి, శ్రీ భగవాన్ పుస్తకాన్ని తీసుకొని తనదైన శైలిలో ఎంతో అందంగా చక్కగా రాసి పెట్టి, నాకు దయ చేశారు. ఆ నోటు పుస్తకం నా దగ్గరే వున్నది. వంశపారంపర్యమైన ఆస్తిగా ఆ అమూల్య వస్తువు నా కుమారులకు దక్కుతుంది.

1946 చివరిలో, నా సోదరుడి నుంచి మద్రాసు రమ్మని కబురు వచ్చింది. ఆయనకూ, మా దగ్గర బంధువైన ఇంకొకరికి మద్రాసు మేజిస్ట్రేట్ కోర్టులో ఒక కేసు నడుస్తోంది. ఆ విషయంలో సహాయం చేయమని నా సోదరుడు కోరారు. శ్రీ భగవాన్ దగ్గరకు వెళ్ళి ఆ కేసు విచారణ లేకుండా, సాక్ష్యాలు లేకుండా తేలిపోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థించా. ఇంటి విషయాలు రచ్చకెక్కకూడదని, దగ్గర బంధువులు కోర్టుల కెక్కడం ఇంటి పరువుకు భంగకరమనీ శ్రీ భగవాన్‌కు వ్రాతపూర్వకంగా మనవి చేశాను. అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీ ముఖ్య న్యాయాధీశులు ఐ.సి.ఎస్.కు సంబంధించిన వారు. చాలా కాలంగా వారు నాకు తెలుసు. ఉత్తర ఆర్కాటు జిల్లా సహాయ కలెక్టరుగా వుండేవారు. అప్పటినుంచీ నాకు పరిచయం. అంతేకాకుండా, ఆ కోర్టులో న్యాయవాదులుగా పనిచేస్తున్న చాలామందికి నా గురించి తెలుసు. ఐతే వ్యక్తిగతంగా కొద్దిమంది తోనే నాకు పరిచయం వుండేది. కేసు విచారణకు రాకూడదని నా ఆందోళన, ఆత్రం. ఇద్దరికీ యెలాగైనా రాజీ కుదర్చాలని నా తాపత్రయం. కానీ, వాళ్ళిద్దరూ చాలా మొండివాళ్ళు. రాజీ కుదరడం బహు దుర్లభమనిపించింది. కానీ శ్రీ భగవాన్ కరుణ

అభేద్యం-తిరుగులేనిది. నేనూహించని విధంగా, అనుకోని పరిస్థితుల్లో కేసు ముగిసిపోయింది. నా సోదరుని మీద అభియోగం తెచ్చినాయన గానీ, ఆయన తరపున వున్న న్యాయవాది కానీ కోర్టులో కేసు గురించి పిలిచినప్పుడు హాజరు కాలేదు. అందువల్ల కేసును కొట్టివేశారు. ఆ విధంగా కేసు ముగిసింది. నాకు కావలసినదీ అదే.

1947 సంవత్సరం మొదటి భాగంలో నా శాశ్వత ఆశ్రమ నివాసం సమాప్తమయిపోయింది. అయితే, వారి కరుణ నాపై ఎప్పటికీ వుంటుందని శ్రీ భగవాన్ స్పష్టపరిచారు. ఈ సంఘటనే దీనికి నిదర్శనము! ఆశ్రమము వీడిన తరువాత, సహజంగా మా అబ్బాయిలలో ఒకరి దగ్గర వుందామని నిర్ణయించుకున్నాను. పెద్దతను పోలీసు సబ్ ఇన్స్పెక్టరుగా పనిచేస్తున్నాడు. ఆయన ఉద్యోగం మద్రాసులో సైయింట్ థామస్ మౌంట్ దగ్గర. ఈ మాట మా పెద్దమ్మాయి ద్వారా తెలుసుకొని, మా పెద్దన్నయ్య తన దగ్గర వుండమని మా అమ్మాయి ద్వారా కబురు పెట్టాడు. ఆయన డిప్యూటీ కలెక్టర్‌గా పదవీ విరమణ చేశారు. త్యాగరాయ నగరులో పెద్ద ఇల్లుంది. మా అమ్మాయి కూడా, అక్కడ వుండమని సిఫారసు చేసింది. మా అన్నయ్య కూడా ఎంతో ప్రేమతో, వచ్చి తనతో ఉండమని ఉత్తరం రాశారు. నాకున్న పరిస్థితుల్లో, మా అన్నయ్య దగ్గర వుండటం అన్ని విధాల సౌకర్యంగా వుంటుంది. ఆ సౌకర్యం యింకెక్కడా రాదు. అక్కడ వున్న ఒక సంవత్సరము నేనెంతో సుఖంగా వున్నాను. మా అన్నయ్య దయా, యితరులు నన్ను చూసుకున్న తీరూ నన్ను యెంతో కృతజ్ఞతతో నింపి వేశాయి. ఇదంతా శ్రీ భగవాన్ కరుణ వల్లనే జరిగిందని నాకు తెలుసును.

వారి సన్నిధి నుండి వెళ్ళిపోవడం వల్ల, స్వర్గం నుండి పడిపోయిన బాధ నేననుభవించకుండా, ఈ ఏర్పాటు చేసి, నన్ను ఆదుకున్నారు శ్రీ భగవాన్.

మా అన్నగారు గొప్పభక్తులు. శ్రీరామచంద్రుడూ, తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఇష్టదైవాలు. కానీ వారికి జ్ఞానుల గురించి ఎక్కువ తెలియదు. ఆత్మ, అద్వైతము, ఉన్నది ఒక్కటే వంటి సిద్ధాంతాలు రుచించేవి కావు. శ్రీ రమణులను పూజించే నా వంటి వారిని చూసి జాలిపడేవారు. శ్రీరాముని వంటి అవతారాలనే పూజించాలనేది వారి గట్టి నమ్మకము. మా ఇద్దరికీ ఈ విషయంలో ఒకటిరెండుసార్లు చర్చలు కూడా జరిగాయి. అవతారము, జ్ఞానీ ఒక్కరేననీ, అవతారము కంటే జ్ఞాని ఒక మెట్టు ఎక్కువ అని చెప్ప ప్రయత్నించినాను. రాముడూ, కృష్ణుడూలాంటి అవతారాలు, భగవత్స్వరూపాలలో ఏ స్థానం ఆక్రమిస్తారని, ఒకసారి నాకే సందేహం వచ్చింది. ఈ సందేహం గురించి శ్రీ భగవాన్‌ను ప్రశ్నించినప్పుడు, వారు కరుణతో నాకు ఇలా వివరించారు: ‘‘పరబ్రహ్మకు అతి విశిష్టమయిన స్వరూపము, జ్ఞాని. జ్ఞాని తరువాతనే అవతారాలు, అవతారాల తరువాత ప్రఖ్యాతి చెందిన విగ్రహాలు - తిరుపతి, కాశీ రామేశ్వరంలో లాగా! ఈ సందర్భంలో శ్రీ భగవాన్ ఈ పద్యాన్ని ఉదహరించారు: ‘‘బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కూడా జ్ఞానికి సమానం కారు. ఇక ఆయనకు సమాన మెవ్వరు?’’

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింపబడిన ‘మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి’ అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# ధీరుబెన్ పటేల్

**మల్లాది ఫణిమాల**

బొంబాయిలో సాంటాక్రూజ్ వాస్తవ్యురాలయినటువంటి ధీరుబెన్ పటేల్ 1940 దశకంలో గురు రమణులను దర్శించుకుని వారి అనుగ్రహాన్ని, ఆశీస్సులను పొందారు. ధీరుబెన్ పటేల్‌గారి తల్లిగారైన గంగాబెన్ పటేల్ కూడా శ్రీరమణ భక్తురాలు. ఆమె స్వాతంత్ర సమరయోధులు మరియు సామాజిక కార్యకర్త కూడా! దురదృష్టవశాత్తు ఆమె జీవితంలో చోటు చేసుకున్న ఒకానొక విషాదమైన సంఘటన వలన ఆమె దుర్భరమైన మానసిక వేదనకు లోనయ్యారు. ధీరుబెన్ పటేల్ పెద్ద అన్నగారు ఆమె తల్లిగారు అయినటువంటి గంగాబెన్ పటేల్ కళ్లముందు సముద్రంలో మునిగి పోవడం జరిగింది. కన్న కొడుకు కళ్ళ ముందు మరణించడాన్ని చూసిన తల్లి తీరని దుఃఖంలో మునిగిపోయింది. ఈ దుర్ఘటన జరిగిన కొన్ని నెలల తర్వాత శ్రీ ఛగన్‌లాల్ యోగి అనబడే శ్రీరమణుల భక్తులు ఒకరు గంగాబెన్ పటేల్‌ను శ్రీ రమణాశ్రమానికి వెళ్లి శ్రీ రమణుల చెంత కొన్నాళ్ళు గడిపి రమ్మని సలహా ఇచ్చారు.

గంగాబెన్ పటేల్ కుటుంబంతో కలిసి బొంబాయి నగరంలో సాంటాక్రూజ్‌లో నివసించేవారు. స్నేహితుడు ఇచ్చిన సలహా మేరకు శ్రీ రమణాశ్రమం వెళ్లారు.

రమణాశ్రమంలో శ్రీరమణుల దర్శనముతో ఆమె ముగ్ధురాలయ్యెను. శ్రీరమణుల దర్శనము ఆమెను ఎంతగా ప్రభావితం చేసిందంటే, ఆమె తిరిగి బొంబాయి వెళ్లి వారి కుటుంబ సభ్యులందరినీ శ్రీ రమణాశ్రమానికి తీసుకు వెళ్లాలని నిర్ణయించు కున్నారు. ఈ విధంగా దీరెబెన్ పటేల్ తల్లిగారు మరియు తండ్రి గారితో కలిసి తొలిసారిగా శ్రీ రమణాశ్రమమునకు వెళ్లడం సంభవించింది. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న రోజులవి. విల్లుపురంలో కొంతమంది బ్రిటీష్ సైనికులు పటేల్ కుటుంబ సభ్యులు కూర్చున్న ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్ నందు ఎక్కి, వారు కూర్చున్న సీట్లను అక్రమించుకోదలచి వీరిని కంపార్ట్మెంట్ ఖాళీ చేయమని ఆదేశించారు. దీరుబెన్ పటేల్ పరివార సభ్యులందరూ రాత్రంతా విల్లుపురం రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫార్మ్ మీద నిద్రపోవాల్సి వచ్చిన కారణంగా ఆమె ఎంతో బాధపడింది. అప్పటికి ఆమె వయస్సు 18 సంవత్సరములు. సూర్యోదయం అయ్యాక వారంతా ఒక బస్సు ఎక్కి తిరువణ్ణామలై చేరారు. శ్రీరమణాశ్రమం చేరగానే ధీరుబెన్ పటేల్ ఎంత అలసి సొలసి పోయారంటే ఆశ్రమం చేరగానే మొట్టమొదట స్నానం చేసి చల్లటి మంచినీళ్ళు తాగి, కొంతసేపు విశ్రమించాలనే కోరిక ఆమెకు కలిగింది.

కానీ అక్కడికి వెళ్ళాక ఆమె అనుకున్నట్లు జరగలేదు. శ్రీరమణాశ్రమంలోనికి అడుగు పెట్టీ పెట్టిన వెంటనే మొట్ట మొదట చేయవలసిన పని శ్రీరమణుల వద్దకు వెళ్లి, వారి పాదాలకు నమస్కరించడమే అని తేల్చి చెప్పేశారు తల్లి గంగాబెన్ పటేల్.

పెద్ద వాళ్ళను కాదని పిల్లలు వాళ్ళకి నచ్చిన రీతిలో ఉండే రోజులు కావవి! ఆమె తల్లి ఆదేశించినట్లుగానే, శ్రీ రమణాశ్రమంలోకి అడుగు పెట్టగానే తల్లి వెంట వెళ్ళి పాత హాలులో ఆసీనులైనటువంటి శ్రీరమణులను దర్శించుకోవడం జరిగింది. శ్రీరమణులతో ఇద్దరు పరిచారకులు పాత హాలునందు ఉండడాన్ని గమనించారు ధీరుబెన్ పటేల్. శ్రీరమణుల పక్కన ఒక కుంపటి కూడా ఉండడాన్ని గమనించారామె.

శ్రీరమణులను దర్శించినంతనే 18 ఏళ్ళ వయస్సు గల ధీరుబెన్ పటేల్, వారికి వంగి నమస్కారం చేస్తూ కళ్ళు మూసుకున్నారు. తల ఎత్తి శ్రీరమణుల వంక చూడగా, వారి దృష్టి తనపైనే ఉన్నదని గ్రహించిందామె. శ్రీరమణుల సన్నిధిలో స్వేచ్ఛ, ఎనలేని కాంతి నెలకొన్నాయి అని ఆమె గ్రహించారు. అంతులేని శాంతి నిండిన ఆ వాతావరణంలో విలీనమైపోయిన భావన ఆమెకు కలిగింది. అలా ఎంతోసేపు గడచిపోయింది కూడా! ఈ విధంగా అయిదు రోజులు ఆశ్రమంలో శాంతి, కాంతి నిండిన సద్గురుని చల్లని నీడలో గడిచిపోయాయి. వారికి శ్రీరమణుల దర్శనం అనేక పర్యాయాలు లభించింది. అయితే ఆ మొదటి అనుభవం మాత్రం ధీరుబెన్ పటేల్‌కు మళ్ళీ కలగలేదు. మొదటిసారి శ్రీ రమణులను దర్శించుకున్నప్పుడు కలగిన అనుభవం గురించి ఎంతగానో ఆలోచించారామె. అంతులేని ఆ శాంతి స్థితిలో ఎల్లప్పుడూ ఎలా ఉండటం అని తరచూ అనుకుంటూ ఉండేవారు.

శ్రీరమణులు ప్రతిరోజు భోజనానంతరం అరుణగిరి పైకి నడిచి వెళుతూ ఉండేవారు. అలా ఒక రోజు అరుణాచలం కొండ మీదకి వారు బయలుదేరడాన్ని ధీరుబెన్ పటేల్, మరికొందరు భక్తులు గమనిస్తూ ఉండగా, అకస్మాత్తుగా ఆమె మేనల్లుడు పరిగెత్తుకొని వెళ్లి శ్రీ భగవాన్ చేతిని గట్టిగా పట్టుకున్నాడు. చేతిని గట్టిగా పట్టుకోవడమే కాకుండా, శ్రీరమణుల చేతి కఱ్ఱను కూడా లాగేసుకున్నాడు!!

ఆ పిల్లవాడి వయస్సు రెండేళ్లు. ఇది చూసిన వాళ్ళందరూ నిర్ఘాంతపోయారు. శ్రీ భగవానులను ఇబ్బంది పెట్టవద్దని అక్కడ ఉన్న వారందరూ ఎన్నిసార్లు చెప్పినా ఆ పసిపిల్లాడు శ్రీ భగవాన్ వైపే తదేకంగా చూస్తూ నిలబడిపోయాడు. అలా కొంత సేపు గడిచాక శ్రీరమణులు ఆ చిన్న పిల్లవాడి తలను ఎంతో ఆప్యాయంగా నిమిరారు. అలా శ్రీరమణుల దివ్యస్పర్శ సోకగానే ఆ చిన్నవాడు వారి చేతిని విడిచిపెట్టేసి బిగ్గరగా ఏడవటం మొదలు పెట్టాడు. అలా కంటి వెంట నీరు కారిపోతున్నా కూడా శ్రీరమణుల వైపు చూస్తూ అలాగే ఉండిపోయాడు. జ్ఞాని స్పర్శ చేత మునుపెన్నడూ ఎఱుగని ఆనంద స్థితిలో ఆ చిన్నవాడు కొంతసేపు స్థిరపడిపోయాడు.

ఆమె 1950 సంవత్సరంలో మళ్లీ శ్రీరమణాశ్రమానికి వెళ్లి శ్రీరమణులను దర్శించుకున్నారు. శ్రీరమణుల చేతి మీద కట్టు కట్టారు. వారికి ఆపరేషన్ అయ్యింది. అక్కడ భక్తులు ఒకరి వెంట

ఒకరు నడుస్తూ, వారికి నమస్కరిస్తూ సాగిపోతున్నారు. “భగవాన్! దయచేసి నన్ను మళ్లీ ఇక్కడికి రప్పించండి” అని ఉండబట్టలేక అనేశారు ధీరుబెన్ పటేల్. ఎంతో ప్రేమతో కరుణతో “సరి..సరి!” అన్నారు శ్రీరమణులు. తమిళంలో ‘సరి’ అంటే ‘అలాగే’ అని అర్థం. శ్రీరమణుల దీవెన నిజమయింది. ధీరుబెన్ పటేల్ 57 సంవత్సరాల తర్వాత మళ్ళీ శ్రీరమణాశ్రమం వచ్చారు. ఆమె కోరుకున్న విధంగానే శ్రీరమణులే ఆమెను అచ్చటికి రప్పించారన్నది ఆమె నమ్మకం. శ్రీరమణులు శరీరంలో లేనప్పటికీ వారు భౌతికంగా లేనట్లు ఏ మాత్రం ధీరుబెన్ పటేల్ గారికి అనిపించలేదు.

రెండేళ్ల పసివాడిగా ఉన్నప్పుడు శ్రీరమణుల చేతి కఱ్ఱ లాక్కుని, వారిని కదలనివ్వకుండా చేసిన ఆ బాలుడు 2004వ సంవత్సరంలో అనారోగ్యం కారణంగా మరణించాడు. ఆరోగ్యం బాగులేక ఆసుపత్రిలో చేరిన ఈ కుర్రాడు తన అత్త అయిన ధీరుబెన్ పటేల్‌తో, “అత్తా, డాక్టర్లు నీకు నయం అయిపోయింది. నువ్వు ఇంటికి వెళ్ళిపోవచ్చు! అని అనగానే మనమిద్దరం కలిసి మొట్టమొదట శ్రీరమణాశ్రమానికి వెళదాం” అనియు, “మనందరం చేరవలసిన ప్రదేశం శ్రీ రమణాశ్రమమే కదా!” అని అంటూనే అతడు కన్ను మూశాడు. మేనల్లుడు మరణించడం చేత తాను ఒంటరిగా రమణాశ్రమం వెళ్ళి కొన్నాళ్ళు గడిపారు ధీరుబెన్ పటేల్.

గురు రమణులను తలచుకోగానే మన అంతరంగాలలో ప్రత్యక్షమై వారి సన్నిధి విశేషాన్ని ఎల్లప్పుడూ భక్తులకు

అనుగ్రహించడమే శ్రీరమణుల వంటి జ్ఞానుల లక్షణం. జీవితంలో ఏదైనా పెద్ద సమస్య ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు పరిష్కారం తెలియక, దిక్కుతోచక మనం తల్లడిల్లుతున్నప్పుడు శ్రీరమణులు పరిష్కార మార్గాన్ని మన అంతరంగాలలో ప్రత్యక్షమై సూచిస్తారని తరచూ ఆమె తోటి భక్తులతో అంటూ ఉండేవారు. శ్రీరమణుల అనుగ్రహాన్ని, కారుణ్యాన్ని ఇంత మెండుగా చవి చూడగలగడం 18 ఏళ్ళ వయసులో ఆమె శ్రీరమణులను తొలిసారి దర్శించుకున్నప్పుడు అద్భుతమైన వారి ప్రథమ వీక్షణమే అని ధీరుబెన్ పటేల్ విశ్వసించారు.

## శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విచార విభాగము

ఈ జ్ఞాన భండారమును సంస్కృత మూలము నుండి వెణ్బా రూపమున తమిళానువాదాన్ని భగవాన్ రమణ మహర్షి రూపొందించారు. ఆ అనువాదానికి తమిళ తాత్పర్యము, వ్యాఖ్యానాలను గొప్ప రమణ భక్తురాలు శ్రీమతి టి.ఆర్. కనకమ్మాళ్ గారు అందించారు. తెలుగు భక్తుల సౌకర్యం కొరకు తాత్పర్యం, వ్యాఖ్యానాలతో సహా శ్రీ తాడిమేటి సత్యనారాయణ గారు తెలుగులోనికి అనువదించారు. ఈ అనువాద రచన జూలై 2022 సంచికతో మొదలుకొని శ్రీరమణజ్యోతి మాసపత్రికలో ప్రచురించబడుతుంది.

***- సంపాదకుడు***

## Focus on the Moment

(Talk No.27B)

Dr K Subrahmanian

Most of us don't live in the present. We either think of the past or we think of the future, and in the process, we lose sight of the present. The moment we think of the past, part of our energy is spent in thinking about it. Similarly, the moment we think about the future, again, part of our energy is lost in this. We then don't have enough energy to pay attention to the present. The moment we think of the past or the future, there is worry. We all know that if we are doing some work with great attention, there is no worry. If we pay attention to the work we are doing partially, that means we are worried. We are worried about the failure or the success of it. And therefore, the moment we are worried about the success or failure of what we are going to do, we are paying only partial attention to what we are doing. Hence, tension develops.

Why is it that we have so much of tension? Tension results in anger because we don't want to do one thing at a time. If we have something to do, we do it, but even before we begin, we feel we have got to do so much today. The moment we think in this manner, we become tense. Even if we have a list of a hundred things to do, we can do only one thing at a time. We can't do fifty things at a time. We should do it to the best of our ability. If we are doing one thing, and thinking of the seventy-five other things that need to be done, we won't do any of these

things well because we are worried about when we will be able to finish them.

So, it is said, if a person can live from day to day, from one work to the next, it will be meditation. However, the moment we get up in the morning, we say, “I have so much to do. I must do these things.” Instead of that, if we say, “I have so much to do; I will take them up one at a time. And if there is any interruption, I will accept that also as his will.” The moment we develop such an attitude, we will have neither tension nor anger. It is possible to lead a tension-free life, provided we do things to the best of our ability, and accept whatever happens as his will. This doesn’t mean that we become a vegetable or a lazy person. We have a duty to perform, and we perform our duty to the best of our ability. And if we fail, we accept it as his will, and continue to do our duty. We should not say, “I have failed; therefore, I won’t do my duty.” We should continue to strive for success.

When we take a stone and try to break it, it doesn’t always break the very first time we hit it -we may give it one, two, three, four, five, six, seven, eight, nine blows, and yet the stone doesn’t break. But on the tenth blow, it breaks. Now, what happened to all the earlier nine blows? Have they been failures? No! The nine blows contributed to the weakening of the stone, but the tenth blow gets the credit. Similarly, in the past, medicine bottles were difficult to open. When we tried to open the bottle, it wouldn’t open easily. We would give it a person, and then to another person, and then another, and so on. Finally, when someone

succeeded in opening it, everyone would say, "What a strong person he is!" No one realised that the other people had also contributed to his success by loosening the cap of the bottle.

